సూర్య 17వ వసంతంలోకి
www.suryaa.com
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
గురువారం 21, డిసెంబర్ 2023 పేజీలు - 8

## లండన్ విశ్వవిద్యాలయంలో సీటు సంపాదించిన జనగం కళ్యాణ్ గౌడ్



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మండలం తాళ్ల వెల్లంల గ్రామ వాసి జనగం కళ్యాణ్ గౌడ్ ప్రపంచంలోనే అత్యుత్తమైనటువంటి లండన్ విశ్వవిద్యాలయంలో (ఎమ్మెస్సీ) ఎకనామిక్స్ అండ్ పొలిటికల్ సైన్స్ విభాగంలో సీటు సంపాదించడం జరిగింది ఆయన తల్లిదండ్రులు వెల్లంల గ్రామ సర్పంచ్ జనగాం రవీందర్- మంగ మాట్లాడుతూ అత్యుత్తమైనటువంటి విశ్వవిద్యాలయంలో తన కుమారుడికి సీటు లభించడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ముఖ్యంగా ఒక మారుమూల ప్రాంతం నుండి చదువులు ఆసక్తి కనబరుస్తూ అంచలంచెలుగా ఎదిగి ఎందరో మహానుభావులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, ఉర్జిత్ పటేల్,నోబెల్ గ్రహీత అమర్త్యసేన్ లాంటి ఎందరో మహానుభావులు చదివినటువంటి విశ్వవిద్యాలయంలో మా కుమారుడు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు.

# ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన చేనేత కళ అద్భుతం

- చేనేత కళాకారుల కృషి గొప్పది
- చేనేత కళను వారసత్వంగా మరొకరికి అందించడం అభినందనీయం
- భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము







భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : చేనేత రంగంలో కళాకారుల కృషి గొప్పదని, చేనేత కళను వారసత్వంగా మరొకరికి అందించడం అభినందనీయమని భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. శీతకాలం విడిదిలో భాగంగా బుధవారం భూదాన్ పోచంపల్లి ని ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా భారత రాష్ట్రపతికి హెలిపాడ్ వద్ద రాష్ట్ర వ్యవసాయ, మార్కెట్టింగ్, చేనేత శాఖల మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వర రావు, రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణభివృద్ధి శాఖల మంత్రి అనసూయ సీతక్క, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, కేంద్ర జోలి శాఖ కార్యదర్శి రచన షా, రాష్ట్ర చేనేత శాఖ కార్యదర్శి అలుగు వర్షిణ, జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జండగే, మున్సిపల్ చైర్ పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మి శ్రీనివాస్ ఘన స్వాగతం పలికి పోచంపల్లి శాలువాలతో ,పుష్పగుచ్చాలతో ఘనంగా సత్కరించారు.అనంతరము ఆమె పోచంపల్లి లోని శ్రీ రంజన్ సిల్క్ ఇండస్ట్రీ ప్రొడక్షన్ కంట్రోల్ యూనిట్స్ సందర్శించి పనితీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాలాజీ ఫంక్షన్‌హాల్‌లో తెలంగాణ ఉత్పత్తులతో ఏర్పాటు చేసిన పేవిలియన్ థీమ్ సందర్శించి నూలు నుండి వస్త్ర ఉత్పత్తి పరిణామక్రమాన్ని తెలియజేసే చేనేత స్టాళ్లను పరిశీలించారు. అక్కడ ఏర్పాటు చేసిన ఆచార్య వినోబా భావే చిత్రపటానికి పూలమాల వేసి అక్కడ ఏర్పాటు చేసిన వినోబా భావే ఫోటో ఎగ్జిబిషను తిలకించారు. మహిళలు చరఖాలతో నూలు వడకడాన్ని ఆమె పరిశీలించారు.అనంతరం సభా వేదికలో పాల్గొన్నారు. చేనేత రంగంలో కృషి చేస్తున్న అవార్డు గ్రహీతలు భోగ సరస్వతి బాలయ్య, శ్యామ్ కుమార్, కూరపాటి వెంకటేశం చేనేత రంగం పట్ల తమ అనుభవాలను పంచుకు న్నారు. ఈ సందర్భంగా భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మాట్లాడుతూ చేనేత కళాకారులను ఇలా కలవడం, మీమధ్యలోకి ఇలా రావడం చాలా సంతోషంగా ఉందని, చేనేత రంగం గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ప్రోత్సాహకారంగా ఉందని, 35 లక్షల మంది ప్రతిరోజూ తమ జీవనోపాధిని పొందుతున్నారని అన్నారు. తెలంగాణలో నేసిన వస్త్రాలు ప్రపంచంలోనే ప్రఖ్యాతి గాంచాయని, పోచంపల్లి, వరంగల్, గద్వాల, నారాయణపేట, సిద్దిపేట వస్త్రాలకు ఒక ప్రత్యేకత ఉన్నదని, వీటికి జి.ఐ. టాగ్ రావడం జరిగిందని అన్నారు. చేనేత రంగాన్ని భవిష్యత్ తరాలకు తీసుకు వెళుతున్న మీరు నేసే చీరలను చూసి ఆనందం కలిగిందని, భారతీయ సంస్కృతిలో ఒక భాగమన్నారు. యూఎన్‌డబ్ల్యుటిఓ ప్రపంచ పర్యాటక రంగంలో 2021 సంవత్సరంలో పోచంపల్లి ప్రాంతాన్ని పర్యాటక గ్రామంగా ప్రకటించడం పట్ల మనస్ఫూర్తిగా అభినందనలు తెలిపారు.సంస్కృతి పరంపర పరిరక్షణను, సాంప్రదాయాలను ముందుకు తీసుకెళుతున్నారని, శాస్త్ర సాంకేతిక రంగంలో మీ కృషి ప్రశంసనీయమని, గురు శిష్య పరంపరను కొనసాగిస్తున్నారని, చేనేత రంగంలో కొత్త ఒరవడికి కృషి చేస్తున్న కళాకారులు అందరికీ అభినందనలు తెలిపారు. చేనేత రంగంలో ప్రభుత్వం చేస్తున్న కృషికి అండగా ఉండాలన్నారు. చేనేత రంగంలోని సమస్యలను గుర్తించి పరిష్కరించాలని అధికారులకు సూచించారు. నా ప్రాంతం నుండి కొంత మందిని ఇక్కడికి తీసుకు వచ్చి చేనేత రంగం పని తీరును పరిశీలించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ సౌకర్యాలు వాడుకొని ఇంకా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఫ్యాషన్ డిజైన్ రంగంలో పోచంపల్లి చేనేత కార్మికులు చేస్తున్న కృషి అభినందనీయని, చేనేత కళను భావితరాలకు అందించడం కోసం మీరు చేస్తున్న ప్రయత్నం హర్షణీయని, పోచంపల్లి చేనేత కార్మికులు ఇచ్చిన సలహాలను పరిగణనలోకి తీసుకుంటాన న్నారు.పోచంపల్లి అభివృద్ధికి నా వంతు కృషి చేస్తాను అని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ భాస్కరరావు ,వీవర్ సర్వీస్ సెంటర్ రీజినల్ డైరెక్టర్ డాక్టర్ అరుణ్ కుమార్, మాజీ జెడ్పీ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి, రాష్ట్ర చేనేత జౌళి శాఖ రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ వెంకటేశం, డిసిపి రాజేష్ చంద్ర, జెడ్పి సీఈవో కృష్ణారెడ్డి, ఏసీబీ మొగులయ్య, ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి, జెడ్పిటిసి కోట పుష్పలత మల్లారెడ్డి, వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి, తహసిల్దార్ వీరాబాయి, ఎంపీడీవో బాల శంకర్,టై అండ్ డై అధ్యక్షుడు తడక రమేష్, కార్యదర్శి భారత లవ కుమార్, ఏన్నం శివకుమార్, ఆర్ ఐ వెంకట్ రెడ్డి, అధికారులు ,ప్రజా ప్రతినిధులు, చేనేత కళాకారులు పాల్గొన్నారు.

# ఎమైతదో ఏమో..

### మన ఊరు-మనబడి పనుల పై సందిగ్ధం

### జిల్లాలో పూర్తికాని మనఊరు-మనబడి పనులు





శాలిగౌరారం, మేజర్‌న్యూస్ : కోత్త ప్రభుత్వం కొలువుతీరడంతో జిల్లాలలో సంపూర్తిగా మిగిలినల మన ఊరు- మన బడి పనులపై సందిగ్ధత నెలకొంది. పలు చోట్ల పనులు పూర్తియినా బిల్లులు రాలేదు. మన ఊరు-మన బడి కింద జిల్లాలోని పలు పాఠశాలల్లో విద్యుత్తు, త్రాగునీరు, మరుగుదోడ్లు,

మిగతా 2లో

ఈనెల 28 నుండే... !

# రూ.500లకు గ్యాస్ సిలిండర్

### అమలు చేసేందుకు సర్కారు ఏర్పాట్లు

- జిల్లాలో మొత్తం 6,08,701 గ్యాస్ కనెక్షన్స్
- జనరల్ గ్యాస్ కనెక్షన్లు 4,76,748 - దీపం కనెక్షన్లు 72,209
- ఉజ్వల సింగిల్ 32,154, ఉజ్వల డబుల్ 27,590



**నల్లగొండ జిల్లా బ్యూరో**

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఆరు గ్యారు గ్యారెంటీ పథకాలు ప్రవేశ పెట్టగా అందులో మహాలక్ష్మి పథకం కింద గ్యాస్ సిలెండర్ రూ.500 లకు అందించేందుకు ప్రభుత్వ ఏర్పాట్లు చేస్తుంది. కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవమైన ఈనెల 28 నుంచి దీన్ని అమలు చేయాలని భావిస్తుంది. ఇందులో భాగంగా సివిల్ సప్లై డిపార్ట్‌మెంట్ అధికారులు గైడ్‌లెన్స్‌ను తయారు చేస్తున్నారు. కష్టమర్లు ఎంతమంది ఉన్నారు. ఎవరికి వర్తింప చేయాలి, ప్రభుత్వం పై పడే భారం ఎంత? అనే లెక్కలు తీస్తున్నారు. జిల్లాలో 6,08,701 గ్యాస్ కనెక్షన్‌లు కలిగి ఉన్నారు. ఇందులో జనరల్ కనెక్షన్లు 4,76,748 కాగా, ఉజ్వల సింగిల్ 32,154, ఉజ్వల డబుల్ 27, 590 అదే విధంగా దీపం లబ్దిదారులు 72, 209 మందికి కనెక్షన్‌లు కలిగి ఉన్నారు. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వారికి మహాలక్ష్మి పథకం అమలు చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంది. జిల్లాలో 1లక్షా 31,956 మంది ఉన్నట్లు తెలుస్తుంది. దీంతో ప్రభుత్వం పై లక్షల్లో భారం పడనుంది. అయితే రూ.500లకే సిలిండర్ పథకం గైడ్ లైన్స్ రూపొందించే పనిలో సివిల్ సప్లై అధికారులు బిజీగా ఉన్నారు. కుటుంబాన్ని యూనిట్‌గా తీసుకోవాలా....? లేక మహిళల పేరుతో ఉన్న కనెక్షన్లకే సబ్సిడీ ఇవ్వాలా.. అనే దానిపై ప్రధానంగా చర్చ జరుగుతుంది. కేవలం మహిళల పేరుతో గ్యాస్ కనెక్షన్లను లెక్కలోకి తీసుకుంటే అవి తగ్గవచ్చు, ఒకవేళ సర్కారు మహిళలకే ఇవ్వాలని మార్గ దర్శకాలు ఇస్తే, గ్యాస్ కనెక్షన్లలో నేమ్ చేంజ్ అనే ప్రొవిజన్ ఉండడంతో మిగతా కనెక్షన్లు అన్ని మహిళల పేరుతో మార్చుకోవడాని ఎల్‌పిజి డీలర్ల వద్ద కష్టమర్లు క్యూ కట్టే ఛాన్స్ ఉంది. మహిళల పేరు మీద ఉన్న కనెక్షన్లకే రూ. 500లకే సిలిండర్ అని మార్గదర్శకాలు రూపొందించిన మిగతా వాళ్లు కూడా పేరు మార్పిడి చేసేందుకు ఆప్షన్ ఉపయోగించుకుంటారన్న వాదన వినిపిస్తుంది.

# కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌కి 'బెస్ట్ స్కూల్'అవార్డు




భువనగిరిటౌన్, మేజర్‌న్యూస్ : భువనగిరి పట్టణంలోని ప్రముఖ ప్రైవేట్ పాఠశాల అయిన కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌కి ఈనెల 18వ తేదిన హైద్రాబాద్‌లోని బ్రెయిన్ ఫీడ్ మాగజైన్ నిర్వహించిన విద్యా సదస్సులో 2023-24 సంవత్సరాని సంబందించిన 'బెస్ స్కూల్'అవార్డును అందించారు.మోస్ట్ ఇన్స్‌పైరింగ్ స్కూల్ ఆఫ్ ఇండియా మరియు మోస్ట్ ఇన్నోవటివ్ స్కూల్ ఆఫ్ ఇండియా గా గుర్తించి స్కూల్ ఎక్సలెన్స్ అవార్డును ప్రదానం చేయడం జరిగినది.ఈ సందర్బంగా పాఠశాల ప్రిన్సిపాల్ అఖిల మాటలాడుతు ఈ విద్యాసంవత్సరం తమ పాఠశాలలోని ఆక్టివిటి బేస్ట్ విధ్యాభోదన లోని పద్దతిని గుర్తించి ఈ అవార్డు రావడం చాలా సంతోషకరం అని తెల్పారు.

# ఎమైతదో ఏమో..

*(మొదటిపేజీ తరువాయి)*

మూత్రశాలలు, భోజనశాలలు వంటి వసతులు కల్పించడానికి నిర్మాణాలను చేపట్టారు. విధ్యాశాఖ ఆద్వర్యంలో పాఠశాలలకు రంగులు వేయించడం, డ్యూయల్‌డిస్కులు అందజేయడం, నామ పలకాన్ని ఏర్పాటు చేయడం ఉపాధ్యాయులకు కుర్చీలు సరఫరా చేయడం వంటి పనులను చేసింది. ఈ పనులు కొన్ని పాఠశాలలకే పరిమితమయ్యాయి. ఉదాహరణకు శాలిగౌరారం మండలంలోని ఇటుకులపహడ్ ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్ని తీసుకుంటే ఇక్కడ పనులు ఓ కొలిక్కి వచ్చాయి. అయితే ఇంతవరకు రంగులు వేయిచలేదు. కుర్చిలు వస్తే డ్యూయల్ డెస్కులు రాలేదు. డ్యూయల్ డెస్కులు ఇస్తే కుర్చిలు రాలేదు. భైరవుని బండ పాఠశాలలో కొన్ని పనులు పర్తయిన ఇంతవరకు బిల్లులు రాలేదు. దీంతో ఆ గ్రామ సర్పంచ్ లబోదిబోమంటున్నరు. మొదట్లో విధ్యాశాఖధికారులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సి ఎన్నిలకు పూర్తికాగానే ప్రత్యేక దృష్టి సాధించి పెండింగ్ పనులన్నింటిని పూర్తి చేయిస్తామని తెలిపారు. రోటులు గడుస్తున్నా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్న చందంగా తయారయ్యింది. తొలి విడతలో ఈ కార్యక్ర మంల కింద జిల్లాలలో 174 పాఠశాలల్ని ఎంపిక చేశారు . ఇందుకు రూ.72.43 కోట్ల కేటాచించారు. ఇందులో విద్యాశాఖ రూ.39.75 కోట్లు కేటాయించగా రూ.21.19 కోట్ల సీపిఎం(సెంట్రల్ ప్రక్యూర్‌మెంట్ మెటీరియల్)కు సంబందింనవి విగిలిన రూ.11.92 కోట్లు జాతీయ ఉపాధి హామీ పథకానికి చందినవి. అన్ని ప్రాంతాలలో పనుల్ని పాఠశాల విద్యా కమిటిల పేరన అప్పటి అధికార పార్టీకి చెందిన నాయకులే చేపట్టారు. చేసిన మేరకు బిల్లులు రాకపోవడంతో మిగతా పనులు చేపట్టలేకపోతున్నట్లు తెలుస్తోంది. నిబందనల ప్రకారమైతే పనుల్ని పాఠశాల యాజమాన్య కమిటీలే చేయాలి. అయితే అధికారంలో ఉన్న అప్పటి ప్రభుత్వం క మిటీల పేరున గ్రామాలోని తమ నాయకులే అప్పగించింది. ఇప్పుడు వీరికి వ్యతిరేకమైన ప్రభుత్వం ఏర్పడటంతో ఆందోళన పడుతున్నారు. చేసిప పనుల మేరకైనా బిల్లులు చేలిస్తే చాలని అంతర్గతంగా చర్చించుకుంటున్నారు.

# ఆర్థిక సాయం అందజేత

శాలిగౌరారం, మేజర్‌న్యూస్ : మండలంలోని ఆకారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలో స్కూల్ అసిస్టెంట్‌గా( సోషల్) పని చేస్తున్న తోట్ల శంబయ్య (47) బుధవారం అకాల మరణం చెందినట్లు మండల వి ధ్యాధికారి మేక నాగయ్య తెలిపారు. అంత్యక్రియల ఖర్చు నిమిత్తం రూ.20వేలు కుటుంబ సభ్యులకు అందజేసి వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ముశం వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుపై తూటా

చందంపేట, మేజర్‌న్యూస్ : రైతాంగ ఆత్మహత్యలు నివారిస్తామని, రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని హామీలిచ్చి కేంద్రంలోను, మధ్యప్రదేశ్‌లోను అందలమెక్కిన బీజేపీ ప్రభుత్వాలు అన్నదాతలపైనే తుపాకీ ఎక్కుపెట్టడం హేయమైన చర్య. ఒకవైపు కార్పొరేట్లకు ఊడిగం చేస్తూ మరో వైపు రైతులను పిట్టలను కాల్చినట్టు కాల్చిపడేసిన పాలకుల కిరాతకాన్ని ఎంత ఖండించినా తక్కువే. మధ్యప్రదేశ్‌లో రైతులు తాము పండించిన పంటకు మద్దతు ధర కావాలని అడిగారు. ఎన్నికల ముందు బీజేపీ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని మాత్రమే వారు కోరారు. రైతులపైకి పోలీసులను ఉసిగొల్పి ఆరుగురిని పొట్టనబెట్టుకోవడం దుర్మార్గం. సమస్యను చర్చల ద్వారా పరిష్కరించుకోవడం ప్రజాస్వామ్య వ్యవస్థలో ఏ ప్రభుత్వమైనా నిర్వర్తించాల్సిన కనీస బాధ్యత. దీనిని విస్మరించి నిరంకుశంగా అణచివేయాలని చూడడం అప్రజాస్వామికం. మధ్యప్రదేశ్‌లో మొదట ఒక జిల్లాలో ప్రారంభమైన రైతుల ఆందోళన క్రమంగా రాష్ట్రంలోని మిగతా అన్ని జిల్లాలకు విస్తరించింది. మందసోర్, పిప్లియామండీ ప్రాంతాల్లో ప్రభుత్వం తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించి రైతుల పోరాటాన్ని అణచివేయాలని చూసింది. ఈ పాపంలో శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రభుత్వంతో పాటు కేంద్ర ప్రభుత్వానికీ వాటా వుంది. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేండ్లు గడిచినా రైతాంగాన్ని ఆదుకునేందుకు ఎలాంటి చర్య తీసుకోలేదు. ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా అమలు చేయలేదు. నయా ఉదారవాద విధానాలతో ఇప్పటికే సంక్షుభితంగా మారిన వ్యవసాయరంగం మోడీ ప్రభుత్వ నిర్వాకం వల్ల మరింత తీవ్ర సంక్షోభంలోకి నెట్టబడింది. మధ్యప్రదేశ్‌లో కాల్పులు దీనికి పరాకాష్ట. కేవలం ఒక్క మధ్యప్రదేశ్‌లోనే కాదు, బీజేపీ పాలిత రాష్ట్రాల్లోను, దాని మిత్రపక్షాలు అధికారంలో వున్న రాష్ట్రాల్లోను రైతు వ్యతిరేక విధానాలు ఉధృతంగా అమలవుతున్నాయి. మొత్తం రైతు ఆత్మహత్యల్లో 60శాతం దాకా ఈ రాష్ట్రాల్లోనే చోటు చేసుకున్నాయని అధికారిక గణాంకాలే వెల్లడిస్తున్నాయి. మొదట గుజరాత్ రైతాంగం వీధుల్లోకి వచ్చింది. నేడు మహారాష్ట్రలో రైతాంగ పోరాటాలు ఉధృతంగా సాగుతున్నాయి. ఒక రకంగా చెప్పాలంటే ఈనాడు బీజేపీ ప్రభుత్వ విధానాలపై ఈ దేశ రైతాంగం తిరుగుబాటు చేస్తోంది. మధ్యప్రదేశ్‌లో రైతాంగ పోరాటం, మహారాష్ట్రలో రైతులు వారం రోజుల పాటు నిర్వహించిన సమ్మె, రాష్ట్ర బంద్ అసాధారణమైనది. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర అనే కాదు, మిగతా రాష్ట్రాల్లోనూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలపై రైతాంగంలో ఆగ్రహం రగుల్కొంటోంది. చత్తీస్‌ఘడ్, హర్యానా, జార్ఖండ్‌ల్లో రైతాంగ పోరాటాలు సాగుతున్నాయి. రైతుల పోరాటానికి బాసటగా నిలవాలని సామాజిక కార్యకర్త అన్నా హజారేను రైతు సంఘాలు కోరగా ఆయన అందుకు నిరాకరించారు. ఇది ఆయన సంకుచిత ధోరణికి నిదర్శనం. ఎఐకెఎస్, ఇతర రైతు సంఘాల ఆధ్వర్యాన మహారాష్ట్ర రైతులు పట్టుదలతో పోరాడుతున్నారు. రైతులు తమ నిరసనలో భాగంగా వ్యవసాయోత్పత్తులను పట్టణాలకు సరఫరా చేయడానికి నిరాకరిస్తున్నారు. వాటిని రోడ్లపై పారబోస్తున్నారు. మహారాష్ట్రలోని ఫడ్నవీస్ ప్రభుత్వం రైతులతో చర్చించి సామరస్యంగా దీనిని పరిష్కరించుకోవడానికి బదులు ఈ ఉద్యమాన్ని అణచివేయాలని చూడడం అవివేకం. తమిళనాడులో 140ఏండ్లలోనే అతి పెద్దకరువు గత సంవత్సరం చోటు చేసుకుంది. ఈ కరువు బారిన పడి ఇప్పటివరకు 400మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. ఈ విపత్కర పరిస్థితినుంచి తమిళనాడును ఆదుకునేందుకు 40వేల కోట్ల ప్యాకేజీ కావాలని తమిళనాడు రైతులు నలభై రోజులకుపైగా ఆందోళన నిర్వహించారు. రాజధాని ఢిల్లీలో దిక్కులు పిక్కటిల్లేలా నినదించారు. రైతులు ఎంత ఘోషించినా రుణమాఫీ చేసే ప్రసక్తే లేదని కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ తెగేసి చెప్పారు. కరువుతో అల్లాడుతున్న తమిళనాడుకు ఇంతవరకు పైసా కూడా సాయం చేయలేదు. పైగా సుప్రీం కోర్టులో దీనిపై కేంద్రం తన వాదన వినిపిస్తూ తమిళనాడులో రైతులెవరూ ఆత్మహత్య చేసుకోలేదని చెప్పింది. ఇది తమిళప్రజలతో క్రూర పరిహాసమాడటమే. రైతులను ఉద్ధరించేందుకే తెచ్చానని ఘనంగా చెప్పుకున్న ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన రైతులకు అక్కరకు రాలేదు. కానీ కార్పొరేట్ బహుళజాతి కంపెనీలకు దండిగా కాసులపంట పండించింది. ఫసల్ బీమా యోజన కింద 2016-17లో ప్రయివేట్ బీమా కంపెనీలు ప్రీమియం రూపంలో రైతుల నుంచి 21,500 కోట్లు దండుకున్నాయి. గత ఖరీఫ్ సీజన్‌లో రైతులు పరిహారం కింద 4,270 కోట్లు క్లెయిమ్ చేయగా, 714 కోట్లు మాత్రమే ఇచ్చాయి. దీనిని బట్టి ఈ ఫసల్ బీమా యోజన ఎవరికోసం ఉద్దేశించిందో ఇట్టే అర్థమవుతోంది. వ్యవసాయరంగంలోకి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఆహ్వానించడం, మేడ్ ఈజీ బిజినెస్ వంటి విధానాల ద్వారా మోడీ సర్కార్ ఈ రంగాన్ని మరింత సంక్షోభంలోకి నెడుతున్నది. దీనికి వ్యతిరేకంగా గ్రామీణ పేదలు, రైతులు, వ్యవసాయ కూలీలు, ఆదివాసీలు సమైక్య పోరాటాలను ఉధృతం చేయడం ఒక్కటే మార్గం.

# వివక్ష లేని సమాజం కోసం

నాంపల్లి, మేజర్‌న్యూస్ : సమాజంపై అవగాహన ఎందరికో ఉండొచ్చు... మార్చాలనే తపన కొందరికే ఉంటుంది. అలా తపించే వారిలో ప్రొఫెసర్ లక్ష్మి ఒకరు. సమానత్వం, వివక్ష లేని మరో సమాజం కోసం నిరంతరం పోరాడుతున్నారు. విద్యార్థి దశ నుంచే హ్యూమనిస్టుగా, యాక్టివిస్టుగా స్త్రీ సమానత్వం కోసం గొంతు విప్పారు. ఉస్మానియా ఆర్ట్స్ కాలేజీకి మొదటి మహిళా ప్రిన్సిపల్‌గా చరిత్ర సృష్టించారు. రిటైర్‌మెంట్ తర్వాత కూడా స్త్రీ సమస్యలపై తన పోరాటం ఆపలేదు. ముఖ్యంగా ఇటీవల రాష్ట్రంలో పెట్రేగుతున్న కుల దురహంకార హత్యలకు వ్యతిరేకంగా తన గొంతు విప్పుతున్న ఆమెతో మానవి సంభాషణ...

ఇటీవల మన రాష్ట్రంలో కులదురహంకార హత్యలు బాగా జరుగుతు న్నాయి. వీటికి కారణం ఏమిటి?

ఇవి గతంలో కూడా ఉన్నాయి. అయితే బయటకు వచ్చే వాటి సంఖ్య చాలా తక్కువ. ఇప్పుడు మీడియా పెరిగిపోవడం వల్ల బయటకు ఎక్కువగా వస్తున్నాయి. కులం, మతం, మూఢనమ్మకాలు, సంప్రదాయాలు, ఇలా వీటన్నింటి వల్ల తల్లిదండ్రులు, కులపెద్దలు పిల్లల ఇష్టాలను అంగీకరించడం లేదు. రోజురోజుకు సమాజంలో కుల సమస్య పెరిగిపోతుంది. అందుకే ఈ హత్యలు జరుగుతున్నాయి.

ఈ వివాహాల వల్ల అమ్మాయిలు ఎదుర్కొంటున్న సమస్యలు?

మొదట తల్లిదండ్రులు ఆమె ప్రేమను అంగీకరించరు. ఇంట్లో వాళ్ళ ఇష్టాన్ని కాదని పెండ్లి చేసుకుంటే ఇల్లు వదిలి వెళ్ళిపోవాలి. సమాజం కూడా అమ్మాయి నిర్ణయాన్ని స్వాగతించదు. ఇలాంటి పరిస్థితుల్లో ఒక్కరికైనా ఉద్యోగం లేకపోతే బతకడం కష్టం. ఆర్థిక ఇబ్బందులు వస్తాయి. ఈ ప్రభావం అమ్మాయిలపైనే ఎక్కువగా ఉంటుంది.

అసలు తమ జీవిత భాగస్వామిని ఎంచుకునే అవకాశం అమ్మాయిలకు ఎంత వరకు ఉందంటారు?

ఈ పితృాస్వామ్య సమాజంలో ఆడపిల్లతో పాటే ఆంక్షలు, కట్టుబాట్లు కూడా వుడతాయి. ఎలాంటి బట్టలు వేసుకోవాలి?, ఎలా మాట్లాడాలి?, ఏం తినాలి?, ఎంత తినాలి? వరకు అన్నీ ఆంక్షలే. పెండ్లి సంబంధం వస్తే 'ఈ అబ్బాయి నాకు ఇష్టం లేదు' అని అంటే 'నోరుమూసుకో ఇంకెవరికీ చెప్పకు, నీ చెల్లెళ్ళకు పెండ్లి కాదు' అంటారు. రాజ్యాంగం ప్రకారం వివాహానికి సంబంధించి సమ్మతి హక్కు అమ్మాయికి ఉంది. కానీ దాన్ని ఎవ్వరూ పట్టించుకోరు. అమ్మాయికి జీవిత భాగస్వామిని ఎంచుకునే హక్కు, భావప్రకటనా స్వేచ్ఛ కల్పించాలి.

తల్లి ఇంటి పేరు, కులం పెట్టుకోవడంలో ఎన్నో ఆటంకాలు ఉన్నాయి. దీని గురించి మీరేమంటారు?

ఏ బిడ్డకైనా తల్లి ఒక వాస్తవం, తండ్రి ఓ నమ్మకం. తొమ్మిది నెలలు మోసిన తల్లి కులం బిడ్డకు వర్తించదంటారు. ఇది సరైనది కాదు. గతంలో స్కూల్లో తండ్రిపేరే అడిగేవారు. కానీ మహిళా ఉద్యమాల ఫలితంగా తల్లిపేరు కూడా చేర్చు కోగ లిగాం. అలాగే ఓ కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం పిల్లలు తల్లిదండ్రుల కులాల్లో తమకు ఇష్టమైన ఏ కులాన్నైనా పెట్టుకోవచ్చు.

మొదటి నుంచి మానవీయ విలువలతో పెరిగారు. మీ బాల్యం ఎలా గడిచింది?

మాది మిర్యాలగూడ. అక్కడే వుట్టి, పెరిగాను. అమ్మ విరాటమ్మ, నాన్న రామచంద్రయ్య. ఇద్దరూ వ్యవసాయం చేస్తారు. అమ్మ చాలా కష్టపడేది.

మా ఇంట్లో అన్ని కులాల వారినీ సమానంగా చూసేవారు. మేము ఎనిమిది మంది సంతానం. మా అమ్మ చదువు కోలేదు. నాన్న కొద్దిగా చదువుకు న్నారు. కానీ.. సామాజిక అవగాహనతో మమ్మల్ని చదివించారు. అయితే పదో తరగతి పూర్తి కాగానే ఆడపిల్లకు పెండ్లి చేయాలి అని భావించే పల్లెటూరు మాది. నాకూ అలాగే చేయాలనుకున్నారు. అయితే నేను ఒప్పుకోలేదు. స్కూల్ టాపర్ కావడంతో అన్నయ్యలు సపోర్ట్ ఇచ్చి ఇంటర్‌లో చేర్చారు. తర్వాత ఖమ్మంలో మా అన్నయ్య ఇంట్లో ఉండి అక్కడే డిగ్రీ చేశాను. మళ్ళీ ఇంటికి వెళితే పెండ్లి చేస్తారని అటునుంచి అటే స్నేహితులతో కలిసి హైదరాబాద్ వెళ్ళి పీజీకి ఎన్‌ట్రన్స్ రాశాను. మా ఊరి నుంచి ఎంట్రన్స్ రాసిన వారిలో యూనివర్సిటీలో సీటు వచ్చింది నాకొక్కదానికే. దాంతో ఊళ్ళో అందరూ మెచ్చుకున్నారు. దాంతో అమ్మానాన్నలు గర్వపడ్డారు. నేను ధైర్యం చేసి ఇంటికి వెళ్ళి డబ్బులు తెచ్చుకుని పీజీ పొలిటికల్ సైన్స్‌లో చేరాను. అలా మా కుటుంబంలో ఉన్నత విద్యను చదవిన మొదటి ఆడపిల్లను నేనే.

టీచింగ్‌వైపుకు ఎందుకు వచ్చారు?

పీజీ పూర్తి చేసిన తర్వాత బ్యాంక్ ఉద్యోగం కూడా వచ్చింది. కానీ ఆ టేబుల్ వర్క్ చేయడానికి మనసు అంగీకరించలేదు. ఎమ్‌ఫిల్‌లో చేరాను. తర్వాత 'మహిళా నాయకత్వం' అనే అంశంపై పీహెచ్‌డీ చేశాను. ఎప్పటికైనా అవినీతి ఉండని జాబ్ చేయా లనుకున్నాను. అప్పట్లో అలాంటి జాబ్ టీచింగ్. దాంతో ఇక టీచింగ్ చేయాలని నిర్ణయించుకున్నాను. ఈ వృాఎత్తిలోకి వచ్చిన తర్వాత యంగ్ టీచర్, బెస్ట్ టీచర్ అవార్డు తీసుకున్నాను. 2002లో ప్రొఫెసర్‌గా, తర్వాత ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపల్‌గా బాధ్యతలు నిర్వహించాను.

మరి యాక్టివిస్టుగా ఎలా మారారు?

విద్యార్థినిగా లేడిస్ హాస్టల్ వార్డెన్‌గా బాధ్యతలు చూసేదాన్ని. అక్కడే అనేక విద్యార్థి సంఘాలతో పరిచయాలు ఏర్పడ్డాయి. మా హాస్టల్లో పని చేసే వర్కర్లు ఉండే బస్తీలకు వెళ్ళి వాళ్ళకు అక్షరాలు నేర్పించేవాళ్ళం. యూనివర్సిటీలో ఏ అన్యాయం జరిగినా వ్యతిరేకించేవాళ్ళం. సమస్య పరిష్కారమయ్యే వరకు పోరాటం చేసేవాళ్ళం. జెండర్ సమస్యపై, సేవ్ గర్ల్ చైల్డ్ లాంటి ఎన్నో కార్యక్రమాలు చేశాం. ఉమెన్స్ స్టడీ సెంటర్ డైరెక్టర్‌గా మరెన్నో కార్యక్రమాలు చేశాం. ముఖ్యంగా అమ్మాయిలకు లీగల్, సోషల్ కౌన్సెలింగ్ ఇచ్చేవాళ్ళం.

మీదీ కులాంతర వివాహమే కదా, ఏమైనా సమస్యలు ఎదుర్కొన్నారా?

సమస్యలేమీ లేవు. మా వారి పేరు శివాజీ. ఆయన నాతో పాటు పీహెచ్‌డీలో చేశారు. దండలు కూడా మార్చుకోకుండా రిజిష్టర్ ఆఫీస్‌కు వెళ్ళి సంతకాలు పెట్టి వచ్చేశాం. పెద్దలు మాత్రం రిసెప్షన్ ఏర్పాటు చేశారు. ఆయనా లెక్చరర్‌గా చేసేవారు. అది మానేసి ప్రస్తుతం 'సర్వ' అనే సోషల్ ఆర్గనైజేషన్‌లో పని చేస్తున్నారు. గ్రామాల్లో దళితులు, చెంచుల అభివృాఎద్ది కోసం కృాఎషి చేస్తున్నారు. మాకు ట్రిపులెట్ బేబీస్. ముగ్గురు బాబులు. ప్రస్తుతం ఇంటర్ పూర్తి చేసి పై చదువులకు సిద్ధంగా ఉన్నారు.

ఇన్ని బాధ్యతలు నిర్వర్తించారు. మీరెప్పుడైనా జెండర్ సమస్యను ఎదుర్కొన్నారా?

నేను స్ట్రాంగ్. అందుకే నా జోలికి ఎవ్వరూ రారు. అయితే యూనివర్సిటీలో జెండర్ సమస్యలు చాలా ఉన్నాయి. వీటిపై కచ్చితంగా పని చేసేవాళ్ళం. ఇప్పటికీ చేస్తున్నాం.

సరైన గైడెన్స్ ఇస్తే...

మహిళలు ఓ వ్యక్తిత్వంతో పెరగాలి. చదువుకోవాలి. స్వతంత్రంగా బతికే హక్కు ఉంది అని నమ్మాలి. నీ శరీరంపై నీకు హక్కు ఉండాలి. తనలో ఉన్న శక్తిని గుర్తించాలి. నేను ఆడపిల్లను అనే భావనను పక్కన పెట్టాలి. శారీరకంగా, మానసికంగా స్ట్రాంగ్‌గా ఉండాలి. నా కెరీర్‌లో ఎంతో మంది విద్యార్థులను చూశాను. యువతకు సరైన గైడెన్స్ ఇస్తే మంచి దారిలో వెళతారు. నా దృాఎష్టిలో టీచర్ అంటే పుస్తకాల్లో ఉండేది నాలుగ్గోడల మధ్య చెప్పడం కాదు, సమాజం గురించి, జీవితం గురించి నేర్పాలి. ఉపాధ్యాయులు ఇలా చేయగలిగితే ప్రతి అమ్మాయి, అబ్బాయి ఆణిముత్యాల్లా తయారవుతారు.

ప్రత్యేక చట్టం కావాలి

దేశంలో సమసమాజం రావాలన్నా, కులర హిత సమాజం ఏర్పడాలన్నా, స్త్రీ-పురుషుల మధ్య అంతరాలు తొలగించాలన్నా కులాంతర వివాహాలు చేసుకునే వారికి కొన్ని అవకాశాలు కల్పించాలి. వీరికి రక్షణ కల్పించే ప్రత్యేక చట్టం కావాలి. ముందు ఆ జంటకు ఆర్థికంగా సహకరించాలి. ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి. అమ్మాయిలకు ధైర్యం చెప్పాలి. వారి పిల్లలకు అన్నింట్లో 5 శాతం రిజర్వేషన్ కల్పించాలి. అలాగే భద్రత అనేది కీలకం. కాబట్టి వీరి వివాహాలను రికార్డ్ చేయాలి. అన్నింటి కంటే ముఖ్యంమైనది ఇలాంటి వివాహాల పట్ల సమాజానికి అవగాహన కల్పించాలి.

విధాన నిర్ణయాల్లో భాగస్వామ్యం విధాన నిర్ణయాల్లో మహిళలకు భాగస్వామ్యం లేదు. మహిళల సమస్యలంటే సంస్కరణ దృాఎష్టితోనే చూస్తున్నారు. మహిళలకు విధాన నిర్ణయాల్లో ప్రాధాన్యం ఇవ్వకుండా స్త్రీ సమానత్వం సాధ్యం కాదు. మన రాష్ట్రంలో మంత్రి మండలిలో ఒక్క మహిళకు అవకాశం ఇవ్వలేదు. వీసీలుగా ఒక్క మహిళను తీసుకోలేదు.

# ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలి

## – సిమర్ల శ్రీను యాదవ్



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలంలోని గ్రామీణ ప్రాంత విద్యార్థులకు రాకపోకలు సాగించేందుకు బస్సులు లేక ఆటోలపై ఆధారపడి పాఠశాలకు, కళాశాలలకు వెళ్లలేక ఇబ్బందులు పడుతున్నారని చింతపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు సిమర్ల శ్రీను యాదవ్ అన్నారు. మండల కేంద్రములో బుధవారం మండలం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యమని, ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం లేనందున గ్రామీణ నిరుపేద మహిళాలు ఈ పథకానికి అర్హులు కాలేకపోతున్నారని ఆయన పేర్కొన్నారు.

# శ్రీ చెన్నకేశవస్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు



రామన్నపేట, మేజర్‌న్యూస్ : రామన్నపేట పట్టణంలోని వేంచేసి ఉన్న శ్రీ భూదేవి లక్ష్మీదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు ప్రారంభమైనయి. నేటికీ 4వ రోజుకు చేరుకున్నాయి, బుధవారం తెల్లవారుజామున భక్తులు గోదాదేవి పల్లకి సేవతో, నగర సంకీర్తన నిర్వహించారు. శ్రీ భూదేవి లక్ష్మీదేవి సమేత చెన్నకేశవస్వామి వారికి అర్చకులు గోపి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన 2వ పాశురాన్ని పఠించి ఈ పాశురంలోని తాత్పర్యాన్ని అర్చకులు గోపి భక్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ లవణం ఉపేందర్, జెల్లా వెంకటేశం, కణాతల శశిధర్ రెడ్డి, కమ్మి శెట్టి రాధకిషన్, నర్సింహా చారి, గంజి నరేష్, లవనం యాదయ్య, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

# హుజూర్‌నగర్ సబ్ డివిజన్ 327 యూనియన్ అధ్యక్షునిగా బాబు నాయక్



హుజూర్‌నగర్, మేజర్‌న్యూస్: హుజూర్‌నగర్ సబ్ డివిజన్ 327 యూనియన్ అధ్యక్షునిగా జూనియర్ లైన్ మెన్ బాబు నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికైనారు. పట్టణంలో మంగళవారం కాంగ్రెస్ అనుబంధ ఐఎన్టియుసి యూనియన్ అయిన 327 హుజూర్‌నగర్ డివిజన్ బాడీ మీటింగ్ ఏర్పాటు చేసి హుజూర్‌నగర్ సబ్ డివిజన్ 327 సెక్షన్ లీడర్లు నూతనంగా అధ్యక్షుడిగా బానోతు బాబునాయక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం సెక్షన్ లీడర్లుగా హుజూర్‌నగర్ సెక్షన్‌కు బరిగెల మట్టపల్లి, గరిడేపల్లి సెక్షన్ కు బచ్చులకూరి వెంకటేశ్వర్లు, నేరేడుచర్ల సెక్షన్ కు సీనియర్ లైన్మెన్, పాలకీడు సెక్షన్ కు సుధీర్, మఠంపల్లి సెక్షన్‌కు స్వాముల సుధాకర్ రెడ్డిని ఎన్నుకున్నారు. అనంతరం హుజూర్‌నగర్ సబ్ డివిజన్ 327 అధ్యక్షుడిగా రాష్ట్ర నాయకులు కందిబండ వెంకటేశ్వరరావు, జిల్లా నాయకులు ధార్మారావు నరసింహారావు, రంగారావు, నాగరాజు, అసిస్టెంట్ లైన్ మెన్ రమణారెడ్డి, సెక్షన్ల లీడర్లు పాల్గొన్నారు.

# పదవ తరగతిలో మంచి ఫలితాలు తీసుకురావాడానికి కృషి చేయాలి

## పలివెల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా విద్యాశాఖ అధికారి బి.బిక్షపతి



మునుగోడు, మేజర్‌న్యూస్ : పదవ తరగతిలో మంచి ఫలితాలు తీసుకురావాడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలి అని జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం బిక్షపతి అన్నారు. బుదవారం మండలంలోని పలివెల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను అయన ఆకస్మికంగా సందర్శించినారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి బి.బిక్షపతి మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులతో సంభాషిస్తూ పాఠ్యాంశ బోధనను అడిగి తెలుసుకున్నారు. పాఠ్యాంశాలలో అర్థం కాని విషయాలను అర్థవంతం అయ్యే విధంగా ఉపాధ్యాయులను అడిగి తెలుసుకోవాలనీ విద్యార్థులకు సూచించారు. ఉపాధ్యాయులు పదవ తరగతిలో ఈ సంవత్సరం మంచి ఫలితాలు తీసుకురావడానికి సరైన ప్రణాళికతో ముందుకు వెళ్లాలని సూచించారు. పదవ తరగతి విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఉన్నతి, లక్ష్య కార్యక్రమాలను తగు మార్గదర్శకాలకు అనుగుణంగా పాఠ్య ప్రణాళికలతో విద్యా బోధన ద్వార ఉత్తమ ఫలితాలు తీసుకురావడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం.డి.రఫీ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రబీ సీజన్‌లో ఎస్సారెస్పీ కాలువలకు ప్రభుత్వం నీటిని విడుదల చేయాలి

## సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి డేవిడ్ కుమార్



నూతనకల్, మేజర్‌న్యూస్ : రబీ సీజన్‌లో రైతాంగానికి ఎస్సారెస్పీ కాలువల ద్వారా ప్రభుత్వం నీటిని విడుదల చేసి ఆదుకోవాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి డేవిడ్ కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని గునుగంటి సత్యనారాయణ విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆ సంఘం సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం నీటిని విడుదల చేసి చెరువులు కుంటలు నింపాలని కాలువలకు ఎలాంటి గండ్లు పడకుండా సిమెంట్ లైనింగ్ చేయాలని కోరారు.రబీ సీజన్ మొదలవడంతో రైతులు పంట సహాయం కోసం ఎదురుచూస్తున్నారని తక్షణమే ప్రభుత్వం స్పందించి రైతుబంధును రైతుల బ్యాంకు ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం నిరుద్యోగులు, వైద్యం, విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం మేనిఫెస్టోలోని ప్రతి ఒక్క పథకాన్ని అమలు చేయాలని ప్రజలకు న్యాయం జరిగేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గంట నాగయ్య, బొడ్డు శంకర్, కునుకుంట్ల శంకర్, పెద్దింటి రంగారెడ్డి, పాలెబోయిన కిరణ కుమార్, బొల్లే వెంకన్న, సంజీవ రెడ్డి, ఎర్ర ఉమేష్, బయ్య లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న భాజాపా సర్కార్

## – పానుగంటి శ్రీకాంత్



దేవరకొండ, మేజర్‌న్యూస్: పార్లమెంట్ భద్రతకు సంబంధించిన విషయాన్ని ప్రశ్నించినందుకు దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 171 మంది పార్లమెంట్ సభ్యులను సమావేశాల నుండి బహిష్కరించడాన్ని నిరసిస్తూ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎన్ఎస్‌యుఐ జాతీయ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ పానుగంటి శ్రీకాంత్ మాట్లాడుతూ అధికార బిజెపి చేసిన ఈ చర్య శాశ్వతంగా ప్రజా స్వామ్యాన్ని కూల్చి వేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రశ్నించే ప్రతి పక్షాలను సభను బహిష్కరించడం అధికార దుర్వినియోగానికి నిదర్శనమని ఆయన అన్నారు. "ప్రజాస్వామ్యానికి దేవాలయం లాంటిది పార్లమెంటని అలాంటి సభలో దుండగులు దూకి సభ్యులపైకి గ్యాస్ వదిలారు. శాంతి భద్రతలు, పార్లమెంట్ భద్రతపై ప్రధానిమోదీని ఎంపీలు ప్రశ్నిస్తే జవాబు ఇవ్వడం వదిలేసి ప్రశ్నించిన ఎంపీలను సస్పెండ్ చేయడం బుద్ది మాలిన చర్యగా ఆయన అభివర్ణించారు. చట్టసభల నుండి ఇంత మొత్తంలో సభ్యులను బహిష్కరించిన ఈరోజు ప్రజాస్వామ్య దేశంలో చీకటి రోజు అని ఆయన అన్నారు. బిజెపి ప్రభుత్వం దేశాన్ని చిన్నాభిన్నం చేస్తుందన్నారు. పార్లమెంట్ భద్రత, దేశం భద్రత గురించి ఆవేదన చెందిన ప్రజల పక్షాన ప్రశ్నించిన ఎంపీలను సస్పెండ్ చేసింది, కానీ దీనికి కారణమైన బీజేపీ ఎంపీని, సహకరించిన ఇతర వ్యక్తులను రక్షించేందుకు బీజేపీ పార్టీ విశ్వ ప్రయత్నం చేయడం పట్ల ఆయన తీవ్రంగా ధ్వజమెత్తారు.దేశంలో ఇంత పెద్ద ఘటన జరిగిన తెలంగాణ నుంచి ఉన్న కేంద్ర మంత్రిగానీ, ముగ్గురు బీజేపీ ఎంపీలుగానీ దీనిపై స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఘటనపై సమగ్ర విచారణ జరపాలని, ఎంపీలపై సస్పెన్షన్ను బేషరతుగా ఎత్తివేయాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు.





# పడిపూజలో పాల్గొన్న బుర్రా సుధారాణి పుల్లారెడ్డి దంపతులు

కోదాడ, మేజర్‌న్యూస్ : హుజూర్ నగర్ రోడ్డులోని స్వర్గీయ గాలి రమేష్ నాయుడు జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న సన్నిధానంలో అయ్యప్ప స్వామి పడిపూజ నిర్వహించారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బుర్రా సుధారాణి పుల్లారెడ్డి దంపతులు హాజరై పూజల్లో పాల్గొన్నారు. అయ్యప్ప స్వాములు, భక్తులు భారీగా హాజరయ్యారు. గాలి శ్రీనివాస్ నాయుడు, సీతారాంసింగ్, స్వాములు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం



చింతపల్లి, మేజర్‌న్యూస్ : ఆపదలో ఉన్న వారిని ఆదరిస్తూ తనకు తోచిన సహాయంతో అపన్న హస్తం అందిస్తూ మాల్ శ్రీ పగడాల కనకయ్య మెమోరియల్ ఫౌండేషన్ చైర్మన్ పగడాల ముత్తు ముందుకు వెళ్తున్నారు. నాగర్‌కర్నూలు జిల్లా చారకొండ మండలం చారకొండ గ్రామానికి చెందిన పగిళ్ల శ్రీనివాస్ హైదరాబాద్ లో సెంట్రింగ్‌గా పని చేస్తున్నారు. ప్రమాదవశాత్తు బైక్ మీద నుండి పడి చేతి విరిగింది. వైద్య ఖర్చులు నిమిత్తము మాల్ ఫౌండేషన్ ఆఫీసులో బాధితులకు 10,000 ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు కిషన్, ఉప సర్పంచ్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# 108లో ప్రసవం



మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు మండల కేంద్రానికి గీత పురటి నొప్పులతో బాధపడుతూ బుధవారం తెల్లవారు జామున స్థానిక ప్రాథమిక అరోగ్య కేంద్రానికి వచ్చింది. వెంటనే ఆసుపత్రి సిబ్బంది ఆమె కుటుంబ సభ్యులకు ప్రసవం కావడానికి ఇంకా సమయం పడుతుంది. నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళమని కుటుంబ సభ్యులకు సూచించారు. వెంటనే కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్ సిబ్బందికి సమాచారం ఇవ్వగా స్పందించిన 108 వాహనం సిబ్బంది నల్గొండ ఆసుపత్రికి తీసుకెళ్తుండగా మార్గమధ్యలోనే గర్భవతి మగ బిడ్డను ప్రసవిచింది. తల్లీ బిడ్డ క్షేమంగానే ఉన్నట్లు 108 సిబ్బంది ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ గుంటీ రమేష్, పైలట్ మునీర్ తెలిపారు.

# హనుమాపురం ఇల్లులేనివారికి నూతన గృహ వసతి కల్పించాలి

## – గోద శ్రీరాములు

భువనగిరి రూరల్, మేజర్‌న్యూస్ ః భువనగిరి మండల పరిదిలోని హనుమాపురం గ్రామానికి చెందిన సుమారు 500 మందికి గృహ వసతి కల్పించాలని కోరుతు బుదవారం ఎంఆర్‌ఓ కార్యలయం సమీపంలో నిరసన మరియు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాగపురి యాదగిరి ఆధ్యక్షతన 200 మంది నిరుపేదలు ప్రతి కుటుంబానికి 150 గజాల చోప్పున కొత్త ఇండ్ల నిర్మాణంనకు రూ॥6లక్షల చోప్పున మంజూరు చేయాలని డిమాండ్ చేసారు. ఈ ధర్నా కార్యక్రమమునకు సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు పాల్గోని మాటలాడుతు గ్రామములో సర్వే నెంబర్ 28లో 76 ఎకరాల ప్రభుత్వ భూమి కలదని,ప్రభుత్వం పరిశీలించి ఇండ్లు లేనివారికి మంజూరు చేయాలని కోరారు. ఆనంతరం ఏశాల ఆశోక్ మాటలాడుతు గతంలో ప్రభుత్వాలకు నీరు పేదలకు ఇండ్ల స్దలాలు ఇచ్చి,ఇండ్లు కట్టించి ఇవ్వాలని ఎన్నో సారు వినతి పత్రాలు ఇచ్చామని,కాని నేటికి నీరుపేదలను ఆదుకోవడంలో విఫలం చేందినాయని తెల్పారు. ఈ కార్యక్రమములో పలువురు నాయకులు పాల్గోన్నారు.



# కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

## - 1976 సేల్స్ ప్రమోషన్ ఎంప్లాయిస్ యాక్ట్ పటిష్టంగా అమలు చేయాలి - మందుల ధరలు తగ్గించాలి



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : కేంద్ర ప్రభుత్వం మెడికల్ సేల్స్ రిప్రజెంటిటీస్ హక్కుల రక్షణ కోసం 1976 సేల్స్ ప్రమోషన్ యాక్ట్ కచ్చితంగా అమలు జరిగే విధంగా చర్యలు చేపట్టాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం మెడికల్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ అఖిలభారత పిలుపుమేరకు ఒక రోజు సమ్మె సందర్భంగా పెదగడియారం సెంటర్లో ధర్నా నిర్వహించడం జరిగింది. తెలంగాణ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటీటివ్ యూనియన్ (సీఐటీయూ )నల్గొండ బ్రాంచ్ అధ్యక్షులు చెరుపల్లి నిరంజన్ అధ్యక్షతన జరిగిన సభకు ధర్నాకు హాజరై వీరారెడ్డి మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న అనేక చట్టాలను రద్దు చేస్తూ కార్పొరేట్లకు అనుకూలంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. 44 చట్టాలను నాలుగు కోడ్ లుగా విభజించి కార్మికులను కట్టు బానిసలుగా మార్చడానికి కుట్రా చేస్తుందని ఆరోపించారు. 1976 సేల్స్ ప్రమోషన్ యాక్ట్ మెడికల్ రిప్స్‌కి కచ్చితంగా అమలు జరపాలని డిమాండ్ చేశారు. మెడికల్ రిప్రజెంటిటీవ్‌లకు పనివేళలు, ఉద్యోగ భద్రత కనీస వేతనాలు ఇతర సంక్షేమ పథకాలు వర్తించే విధంగా చట్టబద్ధ పని విధానాలను రూపొందించాలని డిమాండ్ చేశారు. జిపిఎస్ విధానం తీసుకొచ్చి మెడికల్ రిప్రజెంటిటీస్ వ్యక్తిగత గోప్యతను హరించడం సరికాదని అన్నారు. డాక్టర్స్‌ని కలవడానికి ప్రభుత్వ హాస్పిటల్స్ వెళ్లడం నిషేధించడం సరికాదని అన్నారు. ప్రజలందరికీ నిత్యవసర వస్తువుగా మారిన మందుల ధరలు పెంచడం వాటిపై జిఎస్టి విధించడంతో సామాన్యులు మందులు కొనలేక ఇబ్బందులు పడుతున్న విధానాన్ని ప్రభుత్వం అర్థం చేసుకోని మందుల పై జిఎస్టి వేత్తివేసి సామాన్యులకు మందుల ధరలు అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. డ్రగ్గిస్ట్ అండ్ కెమిష్టి జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుకూరి పరమాత్మ, హోల్ సేల్ వింగ్ కన్వీనర్ వళ్ళందాస్ శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి రాపోలు లక్ష్మీ నారాయణ హాజరై మాట్లాడుతూ మెడికల్ రిప్రజెంటీటివ్ యూనియన్ చేసే పోరాటాలు న్యాయసమతమైన అని మీ పోరాటాలకు సంపూర్ణ మద్దతు ఉంటుందని అన్నారు. కార్మికుల సమస్యలతో పాటు ప్రజల డిమాండ్‌ను పెట్టి పోరాడడం అభినందనీయమని అన్నారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం, జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, బిఎస్ఎన్ఎల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి బి పరిపూర్ణాచారి, మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి పోలే సత్యనారాయణ, టీఎంఎస్ఆర్‌యు రాష్ట్ర వర్కింగ్ కమిటీ మెంబర్ కోటా సుధాకర్ పాల్గొని ధర్నా ఉద్దేశించి మాట్లాడుతూ మెడికల్ రిప్రజెంటీటివ్స్ చేసే పోరాటాలకు తమ సంఘాల మద్దతు ఉంటుందని కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా కార్మిక వ్యతిరేక విధానాలను మానుకోవాలని లేనియెడల ప్రజా పోరాటాలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ధర్నా అనంతరం పెద్ద గడియారం నుండి యన్.జి.కాలేజ్, రామగిరి, ప్రకాశం బజార్, డాక్టర్స్ కాలనీ, ప్రభుత్వా హాస్పిటల్, బస్టాండ్ మీదుగా సిఐటియు కార్యాలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమంలో టీఎంఎస్ ఆర్ యు నల్గొండ జిల్లా బ్రాంచ్ అధ్యక్షులు చెరుపల్లి నిరంజన్ ప్రధాన కార్యదర్శి రావుల రవికుమార్ కోశాధికారి పోలా రమేష్, ఉపాధ్యక్షులు సిహెచ్ మహేష్ గౌడ్ సిహెచ్ అనిల్ కుమార్ ఉప కార్యదర్శిలు సోమస్వామి పోలిశెట్టి జీవన్ కుమార్, కార్యవర్గ సభ్యులు, 150 మంది కార్మికులు పాల్గొన్నారు.

# సీనియర్ విద్యార్థులు జూనియర్లకు మార్గదర్శకంగా ఉండాలి

## కిట్స్ కళాశాల చైర్మన్ డాక్టర్ నీలా సత్యనారాయణ











కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : సీనియర్ విద్యార్థులు జూనియర్లకు మార్గదర్శకంగా ఉండాలని కిట్స్ కళాశాల చైర్మన్ డాక్టర్ నీలా సత్యనారాయణ అన్నారు. పట్టణం లోని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో డిప్లమా ప్రథమ సంవత్సరం విద్యార్థులకు స్వాగత వేడుకలు, తృతీయ సంవత్సరం విద్యార్థులకు ఏర్పాటుచేసిన వీడ్కోలు వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. కళాశాల స్థాపించిన నాటి నుంచి వేలాది మంది విద్యార్థినులు ఉన్నత విద్య పూర్తిచేసి, దేశ విదేశాల్లో ఉద్యోగాలు చేస్తున్నారని వివరించారు. విద్యార్థినుల నృత్యాలు అలరించాయి. అకడమిక్ అడ్వైజర్ పోతుగంటి నాగేశ్వరరావు, నాగార్జునరావు, ప్రిన్సిపాల్ గాంధీ, హెచ్‌ఓడీలు రమేష్, జనార్ధన్, స్రవంతి, నరేష్ రెడ్డి, అజీజ్ పాల్గొన్నారు.

# 108,102 వాహనాల తనిఖీ

మోత్కూర్, మేజర్‌న్యూస్ ః మోత్కూర్‌లోని 108,102 వాహనాలను జిల్లా ప్రోగాం మేనేజర్ నజీరుద్దీన్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అత్యవసర సేవలు సకాలంలో అందించాలని సిబ్బందికి సలహాలు, సూచనలు అందించారు. అనంతరం రికార్డులు, వాహనాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట 108 పైలెట్లు లాధినేని సోమేశ్వర్, పత్తి సైదులు, ఈఎంటి దినేష్, తొంట భాస్కర్, 102 కెప్టెన్ నవీన్ ఉన్నారు.



# ఘనంగా మంథన్ స్కూల్ వార్షికోత్సవం





హైదరాబాద్, మేజర్‌న్యూస్ :అంతర్జాతీయ స్కూల్స్ గ్రూపునకు చెందిన 'మంథన్ ఇంటర్నేషనల్ స్కూల్' వార్షికోత్సవ వేడుకలు తెల్లాపూర్ లో ఘనంగా నిర్వహించారు. ఈ స్కూల్స్ 21 దేశాల్లో 77 బ్రాంచ్ లను కలిగి ఉంది. జూనియర్ కేజీ నుంచి మూడో గ్రేడ్ వరకు 'ప్రతిబింబ్' పేరుతోనూ, నాలుగో గ్రేడ్ నుంచి పన్నెండో గ్రేడ్ వరకు 'రంగ మంథన్' పేరుతోనూ వేడుకలు జరిగాయి. సంవత్సరం అంతా తరగతి గదిలో జరిగే విషయాలను ప్రతిబింబ్ లో తెలియజేశారు. సంగీతం, నృాఎత్యం, రంగస్థలం, క్రీడలు, కళలకు సంబంధించిన వాటిని రంగ మంథన్ లో ప్రదర్శించారు. భారతీయ ఆటలు, జీవిత దశలను 'తమాషా' లో ఆవిష్కరించారు. లైవ్ పెయింటింగ్ ద్వారా థియేటర్లో ఉన్న ఒక యువకుడి గురించి కథ రూపంలో చెప్పారు. 'యుగాలలో వినోదం' అనే మ్యూజిక్ స్కిట్ లో గ్రాంఫోన్ నుంచి మొబైల్ ఫోన్ వరకు కాలం ఎలా గడిచిందో చూపించారు. 'భారత దేశ స్వర్ణయుగం' అనే రంగంలో దేశ చరిత్ర గొప్పతనాన్ని నాటకం, నృాఎత్యం, సంగీతం రూపంలో చూపించి ఆకట్టుకున్నారు. చివరగా మ్యూజిక్ విద్యార్థులు వివిధ రకాల శబ్దాలు, రిథమ్ లను వినిపించారు.ఈ సందర్భంగా మంథన్ స్కూల్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రిన్సిపాల్ సుర్జీత్ సింగ్ మాట్లాడుతూ ఈ నాలుగు రోజుల ఈవెంట్స్ లలో 1850 మంది విద్యార్థులు ఎనిమిది షోలలో తమ టాలెంట్ ను ప్రదర్శించారని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులకు, సిబ్బందికి కృాఎతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల ప్రతిభ ప్రతి ప్రదర్శనలోనూ స్పష్టంగా కనిపించిందన్నారు. ఇది పాఠశాల తాలుకా శక్తివంతమైన, చైతన్యవంతమైన స్ఫూర్తిని ప్రతిబింబిస్తుందని తెలిపారు. ఈ ప్రదర్శనలు విద్యార్థుల అద్వితీయ ప్రతిభను ప్రదర్శించడమే కాకుండా..



విద్యార్థుల సామూహిక శక్తిని సూచిస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐదు వేల మంది పాల్గొన్నారు. మరింత సమాచారం కోసం.. మంథన్ ఇంటర్నేషనల్ స్కూల్ గురించి మంథన్ ఇంటర్నేషనల్ స్కూల్ ఇంటర్నేషనల్ స్కూల్స్ పార్టనర్‌షిప్ (ఐ ఎస్ పీ)లో ఒక భాగం. 21 దేశాలలో 77 పాఠశాలలతో గ్లోబల్ కమ్యూనిటీగా ఉంది. సామాజిక అవగాహన, బాధ్యత గల పౌరులను నిర్మించాలనే లక్ష్యంతో దీనిని ఏర్పాటు చేశారు. మంథన్ అనేది పిల్లలు వ్యక్తులుగా ఉండటానికి భయపడకుండా.. వారి కమ్యూనిటీలలో సానుకూల ప్రభావాన్ని సృాఎష్టించడం నేర్చుకునే ప్రదేశం. పాఠశాల దృాఎష్టి విద్యను అందించడం, పిల్లల శ్రేష్ఠతను సాధించడంలో సహాయపడటం, పిల్లల సహజమైన ఉత్సుకతను పెంపొందించడం.


# ప్లాట్ ఫామ్ 65లో క్రిస్టమస్ వేడుకలు

▶▶ పండగ వాతావరణంలో ప్లాట్ ఫామ్ 65 ▶▶ ప్రత్యేక రుచులతో ఆహ్వానం

▶▶ వినోదాత్మక కార్యక్రమాలతో స్వాగతం ▶▶ ఔత్సాహితులకు డ్రాయింగ్ పోటీలు ▶▶ విజేతలకు బహుమతులు



కూకట్ పల్లి, మేజర్ న్యూస్: ప్లాట్ ఫామ్ 65లో సెమీ క్రిస్టమస్ వేడుకలకు సిద్ధమైంది. ఔత్సాహిక కస్టమర్లను ఆకర్షించేందుకు సరికొత్తదనంతో రూపుదిద్దుకుంటుంది. డిసెంబర్ 15వ తేదీ నుండి ప్లాట్ ఫామ్ 65 రెస్టారెంట్ తన వేదికను శీతాకాలపు మనీ లాటరింగా మార్చింది. అతిథులకు ఆనందం పండుగ అలంకరణ సంతోషకరమైన కార్యకలాపాలతో నిరంతర అనుభవాన్ని అందిస్తోంది. 11 శాఖలు ఉండగా ఈ గొప్ప వేడుకలు లో పాల్గొంటున్నాయి. క్రిస్టమస్ సందర్భంగా నిర్వహించే ప్లాట్ఫామ్ 65లో నక్షత్రాలు వంటి మనోహరమైన ఆభరణాలు అలంకరించబడిన పండుగ సెల్ఫీ ఫ్రేమ్ అందంగా అలంకరించబడింది. క్రిస్టమస్ వేడుకకు కేంద్ర బిందువుగా నిలిచింది. ప్లాట్ ఫామ్ 65 లో అంకితభావంతో ఉన్న బృాఎందంతో క్రిస్టమస్ టోపీలతో క్రిస్టమస్ నేపథ్యం ధరించి చైతన్య స్ఫూర్తిని ప్రతిబింబిస్తుంది. ప్రముఖ సీక్రెట్ శాంతా ప్రధాన వేదికగా పిల్లల కోసం క్రిస్మస్ డ్రాయింగ్ ని అందిస్తుంది. ఇలా నిర్వహిస్తున్న ఈ వేడుకల్లో పాల్గొనే కులకు బహుమతులు ఇచ్చేందుకు సంస్థ రెడీ అయింది. ప్లాట్ ఫామ్ 65 లో కార్పొరేట్ జనరల్ మేనేజర్ శ్రీకాంత్ బండారు నిపుణుల మార్గదర్శకంలో అన్ని శాఖల్లో ఈ కార్యక్రమాలు సీజన్ అంతట అందిస్తోంది. ప్లాట్ ఫామ్ 65 వ్యవస్థాపకులు మేనేజింగ్ డైరెక్టర్ సద్గున్ పాథా ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ప్లాట్ ఫామ్ 65 సంస్థలు అందించే ఒక వంటకాల స్టేషన్ ను ప్లాట్ ఫామ్ 65 నిలుస్తుందన్నారు. వేడుకల సందర్భంగా కుటుంబాలు స్నేహితులు ఆహార ప్రియులు ఒకచోట చేరడానికి అనువైన వేదిక అన్నారు ప్లాట్ ఫామ్ 65 వైస్ ప్రెసిడెంట్ వెంకటేష్ మాట్లాడుతూ ప్లాట్ఫారం 65 లో కేవలం భోజన అనుభవం మాత్రమే కాకుండా ఒక పండుగ గమ్యం ఇక్కడ ప్రతి భోజనం ఒక వేడుక ప్రతి అతిథి మా ఆనందకరమైన వంటకాల ప్రయాణంలో భాగమన్నారు. ఈ క్రిస్టమస్ వేడుకలు మరువురాని రైడ్ కోసం మాతో చేరండి నవ్వులు రుచులు సీజన్ యొక్క స్ఫూర్తి నిండి ఉంటుందన్నారు. ప్లాట్ ఫామ్ 65 సుదీర్ఘమైన పండగ ఆనందాన్ని అందించడానికి కట్టుబడి ఉందని ఇక్కడ కుటుంబాలు స్నేహితులు కలిసి శాశ్వత జ్ఞాపకాలను సృాఎష్టించుకోవచ్చు అన్నారు. కొనసాగుతున్న పండుగ అలంకరణలు అంకితభావంతో సంతోషకరమైన సిబ్బంది ఆకర్షణీయమైన కార్యకలాపాలు కలయిక కు వేదికగా ఈ క్రిష్టమస్ సంబరాలు శాశ్వతమైన ప్రత్యేక అనుభవాన్ని మారుస్తుంది అన్నారు.



## బాక్సాఫీస్ విజయాలు, మమ్ముట్టి యొక్క సినిమాటిక్ క్రానికల్స్ గురించి డైరెక్టర్స్ అడ్డా కార్యక్రమంలో ముచ్చటించిన వెట్రి మారన్, డైరెక్టర్ నెల్సన్




హైదరాబాద్, మేజర్ న్యూస్; ఫిలిం కంపానియన్స్ డైరెక్టర్స్ అడ్డాపై మాట్లాడుతున్నసమయంలో , మాస్ట్రో స్వయంగా, వెట్రి మారన్, ఆ మైండ్ బ్లోయింగ్ సీక్వెన్స్కు స్పందించారు,బడ్జెట్ విన్యాసాలు,జైలర్సినిమా తీసిన సమయంలో పడిన శ్రమ, కష్టం (ఆర్ట్ డైరెక్టర్) కు 3 నెలలు పట్టింది, అని సంభాషణలో వెట్రి చెప్పారు.నెల్సన్ దర్శకుడి కుర్చీలో, చేతిలో పెన్నుతో, రజనీకాంత్తో మ్యాజిక్ చేయడానికి సిద్ధంగా ఉన్నాడు, జైలర్పై సందేహం ఉందా మరియు ఎప్పుడు అని అడిగినప్పుడు, నెల్సన్ ఒక చమత్కారమైన చిరునవ్వుతో స్పందించారురచన ప్రక్రియ అంతట. ఎందుకంటే నేను అతనిని (రజనీకాంత్) అతని వయస్సులో నటించేలా చేశానని నేను మొదటిసారి అనుకుంటున్నాను. కాబట్టి అది ప్రధానమైనది అని సెల్వన్.అన్నారు జైలర్,ఒక నెలకు పైగా విజయవంతంగా నడపడమే కాకుండా, ప్రపంచవ్యాప్తంగా ఛ650 కోట్లను కొల్లగొట్టింది! ఇప్పుడు మనం నెల్సన్ మరియు రజనీకాంత్లకు విజయం .నవంబర్ 23న విడుదలైంది, కథల్: ది కోర్ థియేటర్లను తుఫానుగా తీసుకుంది, చాలా విస్తృాఎతంగా ప్రశంసలు అందుకుంది, ముఖ్యంగా మమ్ముట్టి తప్ప మరెవరూ చెయ్యలేని పవర్హౌస్ యాక్షన్ ఒక అద్భుతం.ఫిలిం కంపానియన్తో చిట్-చాట్లో, జియో బేబీ మమ్ముట్టి కేవలం లీడింగ్ మ్యాన్ మాత్రమే కాదు, కొన్ని సినిమా మ్యాజిక్ వెనుక మెదడు ఎలా ఉందో వివరించాడు!మమ్ముట్టి సర్ స్క్రీన్పై చర్చలలో చురుకుగా పాల్గొన్నారు మరియు విరామం సమయంలో కీలకమైన క్షణాన్ని కూడా సూచించారు. దర్శకుడు-నటుల ద్వయం ఏదో అద్భుతంగా ఉంది అని జియో బేబీ వెల్లడించారు.ఫిల్మ్ కంపానియన్ యూట్యూబ్ ఛానెల్లో కరణ్ జోహార్, కొంకణా సేన్, వెట్రి మారన్, అవినాష్ అరుణ్, హేమంత్ ఎం రావు, నెల్సన్, కార్తీక్ సుబ్బరాజ్ మరియు జియో బేబీతో ఫిల్మ్ కంపానియన్ డైరెక్టర్ అడ్డా క్రార్యక్రమం ప్రసారమవుతున్నది.

## నూతన వధువరులను ఆశీర్వదించిన చంద్రశేఖర్‌రెడ్డి

తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (డిశంబర్ 12) : మండల పరిదిలోని గట్టు ఇప్పలపల్లి గ్రామానికి చెందిన ఏదుల లక్ష్మయ్య కుమారుని వివాహం వేడుకలకు తలకొండపల్లి బిఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్‌రెడ్డి హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ తలకొండపల్లి మండలం వర్కింగ్ ప్రెసిడెంట్ టి చంద్రశేఖర్ రెడ్డి, గ్రామ అధ్యక్షుడు ఏదుల రాజు, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ప్రశాంత్ రెడ్డి, నరసింహ, యాదయ్య, విజేందర్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## వివాహ శుభకార్యానికి హాజరైన శ్రీనివాస్ యాదవ్

తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (డిశంబర్ 12) : మండల కేంద్ర సమీపంలోని దేవకి గార్డెన్‌లో వెల్జాల్ గ్రామానికి చెందిన అయిల్ అజయ్ కుమార్, పూజిత వివాహానికి కల్వకుర్తి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు. సిఎల్ శ్రీనివాస్ యాదవ్ హాజరై వధూవరులను ఆశీర్వదించి అనంతరం బోజన తాంబూలాలను శ్వీకరించారు. ఈ కార్యక్రమంలో వెల్జల్ గ్రామ నాయకులు నరేందర్ గౌడ్, వెంకట్ రెడ్డి, శివ, విజయ్ కుమార్, ప్రకాష్ గౌడ్, శ్రీశైలం యాదవ్, యాదయ్య, అవినాష్ గౌడ్, లింగం, బాలయ్య, విజయ్‌యాదవ్, యాదగిరి, రమేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## తలకొండపల్లి ఎంపీపీ పై అవిశ్వాస తీర్మానం

తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (డిశంబర్ 12) : తలకొండపల్లి మండల పరిషత్ అధ్యాక్షురాలు తిరుమణి నిర్మల శ్రీశైలంగౌడ్‌పై ఏడుగురు ఎంపీటీసీ సభ్యులు అవిశ్వాస తీర్మానాన్ని కందుకూరు ఆర్డీవో సూరజ్ కుమార్‌కు బుధవారం అందజేశారు .



బుధవారం ఏపీ ప్రభుత్వం అత్యంత వైభవంగా నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకలకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి నేడు ఆయన పుట్టిన రోజు సందర్భంగా జ్ఞాపిక అందజేసి శుభాకాంక్షలు తెలిపిన ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ తోలేటి శ్రీకాంత్

## తిరుమలేశుని సన్నిధిలో వైకుంఠ ఏకాదశి, వైకుంఠ ద్వాదశి పర్వదిన ప్రత్యేక కార్యక్రమాలు



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : హిమాయత్ నగర్లోని బాలాజీ భవన్లో శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో డిసెంబరు 23న వైకుంఠ ఏకాదశి, 24న వైకుంఠద్వాదశి పర్వదినాల సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తామని టీటీడీ డెప్యూటీ ఈవో శ్రీ రమేష్ బాబు తెలిపారు. బుధవారం లిబర్టీ సర్కిల్లోని టీటీడీలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆలయ ఎల్ ఎ సి సభ్యులు కొమ్మెర వెంకటరెడ్డి ,దొంతుల రాజశేఖర్ రెడ్డి ,బూరుగు హరికిషన్, త్రినాథ్ బాబులతో కలిసి ఈవో మాట్లాడారు.డిసెంబరు 23న వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని వేకువజామున 1 గంట నుండి 3 గంటల వరకు ధనుర్మాస కైంకర్యాలు, తోమాల, కొలువు, పంచాంగశ్రవణం ఏకాంతంగా నిర్వహిస్తారన్నారు. సర్వదర్శనం ఉదయం 3.30 గంటలకు ప్రారంభమవుతుందనీ తెలిపారు.విఐపిలు, ప్రోటోకాల్ ప్రముఖులు 3 గంటలకు రిపోర్టు చేయాలనీ వెల్లడించారు. సాయంత్రం 6 నుండి 6.45 గంటల వరకు నైవేద్య విరామ సమయం ఉంటుందనీ చెప్పారు. అనంతరం 6.45 గంటల నుండి సర్వదర్శనం

### టీటీడీ ఈవో రమేష్ బాబు

ప్రారంభమవనున్న నేపథ్యంలో విఐపిలు, ప్రోటోకాల్ ప్రముఖులు 6.30 గంటలకు రిపోర్టు చేయాలని వివరించారు.అదేవిధంగా డిసెంబరు 24న వైకుంఠ ద్వాదశి సందర్భంగా ఉదయం 5 నుండి 6 గంటల వరకు ధనుర్మాస కైంకర్యాలు, ఉదయం 6 నుండి 7 గంటల వరకు తోమాల, కొలువు, పంచాంగశ్రవణం నిర్వహిస్తామని ప్రకటించారు.జూబ్లీహిల్స్ శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయం, శ్రీ మహాగణపతి స్వామివారి ఆలయంలో కూడ 23న వైకుంఠ ఏకాదశి పర్వదినం రోజున వేకువజామున 1 గంట నుండి 3 గంటల వరకు ధనుర్మాస కైంకర్యాలు, తోమాల, కొలువు, పంచాంగశ్రవణం ఏకాంతంగా నిర్వహిస్తారు. ఉదయం 3.30 గంటలకు సర్వదర్శనం ప్రారంభమవుతుంది. విఐపిలు, ప్రోటోకాల్ ప్రముఖులు ఉదయం 3 గంటలకు రిపోర్టు చేయాలి. సాయంత్రం 4 నుండి 5 గంటల వరకు నైవేద్య విరామం ఉంటుంది. సాయంత్రం 5 గంటల నుండి సర్వదర్శనం ప్రారంభమవుతుంది. విఐపిలు, ప్రోటోకాల్ ప్రముఖులు సాయంత్రం 4.30 గంటలకు రిపోర్టు చేయాలని తెలిపారు. అనంతరం 24న వైకుంఠద్వాదశి సందర్భంగా ఉదయం 5 నుండి 6 గంటల వరకు ధనుర్మాస కైంకర్యాలు, ఉదయం 6 నుండి 7.30 గంటల వరకు తోమాల, కొలువు, పంచాంగశ్రవణం నిర్వహిస్తామన్నారు.ఈ పర్వదినాల కారణంగా డిసెంబరు 23న ఆర్జిత కళ్యాణోత్సవం సేవను టీటీడీ రద్దు చేసిందాని వెల్లడించారు. ఈ రెండు ఆలయాల్లో టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్టుల ఆధ్వర్యంలో ఆలయంలో ఆధ్యాత్మిక, భక్తిసంగీత కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈవో రమేష్ బాబు పేర్కొన్నారు.

## అధ్యయనమే నన్ను తీర్చిదిద్దింది



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :విద్వాంసులైన తండ్రి, తాతల స్ఫూర్తితో, అధ్యయనం పట్ల ఉన్న అనురక్తితో కవిగా, నాటక కర్తగా ,విశ్లేషకునిగా రూపొందినట్లు ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ పురుషోత్తమాచార్య అన్నారు. తెలంగాణ సారస్వత పరిషత్తు నిర్వహిస్తున్న కవిపండితులు, పరిశోధకుల 'నేను నా రచనలు' ప్రసంగ పరంపరలో బుధవారం ఆయన ప్రసంగించారు.వచన కవిత, పద్య కవిత్వంతో పాటు అన్నమాచార్య చరిత్రపై హరికథ రాసి స్వయంగా పలుచోట్ల గానం చేశానని తెలిపారు. చందాల కేశవ దాసు పై చేసిన పరిశోధనకు మంచి గుర్తింపు వచ్చిందని, పద్య నాటకాలకు బంగారు నందులు లభించాయని పురుషోత్తమాచార్యులు వివరించారు. సినిమా పాటల్లో సంగీత సాహిత్య విశ్లేషణ గ్రంథానికి జాతీయ చలనచిత్ర పురస్కారాల్లో జాతీయ అవార్డు లభించిందని వివరించారు. అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షోపన్యాసం చేస్తూ డాక్టర్ పురుషోత్తమాచార్య పరిషత్తు పండిత శిక్షణ కళాశాలలో శిక్షణ పొందారని, అది తమకు గౌరవంగా భావిస్తున్నామని తెలిపారు. పరిషత్తు సాంస్కృతిక పునరుజ్జీవన కృషిలో తన వంతు పాత్రను 80 సంవత్సరాలుగా నిర్వహిస్తున్నదని అన్నారు. ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె. చెన్నయ్య స్వాగతోపన్యాసం చేశారు. ప్రాచ్యకళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ సిల్మా నాయక్ సమావేశ కర్తగా వ్యవహరించారు.

## కాలభైరవ స్వామివారి 22వ వార్షికోత్సవ వేడుకలో పాల్గొన్న బండి రమేష్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలోని శ్రీ శివ పంచాయాతన సహిత శ్రీ కాలభైరవ స్వామివారి 22వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాలభైరవుని పూజిస్తే అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని బండి రమేష్ కొనియాడారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి, ఫతేనగర్ డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ కుక్కల రాజు ముదిరాజ్, మేడ్చల్ జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ వైస్ చైర్మన్ మధు మోహన్, ఏ బ్లాక్ ఎస్సీ ప్రెసిడెంట్ బందీగా బాలనర్సింహ, మేడ్చల్ డిస్ట్రిక్ట్ ఫిషర్మన్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల నరేందర్, బాలానగర్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రసన్న, జనరల్ సెక్రెటరీ మహేందర్, వైస్ ప్రెసిడెంట్స్ మాదరి శ్రీనివాస్, బాలరాజు ఆలయ కమిటీ పెద్దలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎల్లమ్మ పండుగ..



ముషీరాబాద్/మేజర్ న్యూస్ : నగర కేంద్ర గ్రంథాలయం సికింద్రాబాద్ లో ఎల్లమ్మ పండుగలో డా.అయాచితం శ్రీధర్;కే.ప్రసన్న రామ్మూర్తి;పద్మజ;అయోధ్య పాల్గొన్నారు.

## ఎంపిల సస్పెన్షన్లతో ప్రజాస్వామ్యాన్నీ ఖూనీ చేస్తున్న బిజెపి ప్రభుత్వం

**- ఆప్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిద్ది సుధాకర్ ఆందోళన**



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తే ,రెండు రోజుల్లో 141 ప్రతిపక్ష పార్లమెంట్ సభ్యులను సస్పెండ్ చేయడం ప్రజాస్వామ్యాన్ని ఖుని చేయడమే అని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిద్ది సుధాకర్ మండిపడ్డారు. ఈ మేరకు లిబర్టీ, ఆప్ రాష్ట్ర కార్యాలయం నుండి బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో .... పార్లమెంట్ భద్రతా ఉల్లంఘనపై ప్రతిపక్ష ఎంపీలు నిలదీస్తే వారిని సస్పెండ్ చేసి , అధికార బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్యంపై ప్రత్యక్ష దాడితో అరాచకం సృష్టించిందని డాక్టర్ దిద్ది సుధాకర్ ఆరోపించారు. పార్లమెంట్ లోపల విధ్వంసం సృష్టించిన దోషులకు ప్రవేశ పాస్లపై సంతకం చేసిన బీజేపీ ఎంపీ ప్రతాప్సింహ పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయకుండా, నిరసన తెలిపిన ప్రతిపక్ష ఎంపిలను సస్పెండ్ చేయడం దుర్మార్గమన్నారు. మొదట, చొరబాటుదారులు పార్లమెంటుపై దాడి చేశారు. ఆ తర్వాత మోదీ ప్రభుత్వం పార్లమెంట్, ప్రజాస్వామ్యంపై దాడి చేసిందని ఆగ్రహం వ్యక్తం చేసారు. భారత రాజ్యాంగం, ప్రజాస్వామ్యంపై బీజేపీ కు ఏమాత్రం విశ్వాసంలేదని, మోడీ విపరీతమైన నియంతృత్వం ప్రశ్నించే గొంతుకలను అణిచివేసేందుకు ప్రయత్నిస్తోందని దేశ ప్రజలకు స్పష్టంగా అర్ధమౌతుందని, వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో చిత్తుగా ఓడించి తరమికొడతారని డాక్టర్ దిద్ది సుధాకర్ హెచ్చరించారు.

## రవీంద్రభారతిలో ఫేక్ రిపోర్టర్స్ బెడద..

ముషీరాబాద్/మేజర్న్యూస్:రవీంద్రభారతిలో రాష్ట్ర స్థాయి/ జాతీయ/ అంతర్జాతీయ ప్రతిష్టాత్మక కార్యక్రమాలు జరుగుతాయి.వీఐపీ లు /అధికారులు/అధికార/ప్రతిపక్ష నేతలు వస్తుంటారు.ఇప్పుడు కొత్త ప్రభుత్వం. కాంగ్రెస్ అగ్ర నేతలు రవీంద్ర భారతి వస్తున్నారు.ప్రింట్ మీడియా సాధారణంగా 10/11 మంది రిపోర్టర్స్ వుంటారు.కరోనా తరువాత అంతా ఆన్లైన్ కావడం తో 3/4మంది ప్రింట్ మీడియా రెగ్యులర్ గా వస్తారు.ప్రత్యేక కార్య క్రమాలకు అప్పుడప్పుడు 4/5ఎలాక్ట్రనిక్ మీడియా రిపోర్టర్స్ వస్తారు.కానీ 2/3పేజీలు ఈ– పేపర్ పెట్టే ఆన్లైన్ పేపర్ రిపోర్టర్స్/సోషల్ మీడియా అంటూ లోగోలు పట్టుకుని వచ్చే రిపోర్టర్స్/ఎక్కడో ప్రసారాలు చేసే కేబుల్ నెట్ వర్క్ రిపోర్టర్స్..రిపోర్టర్స్ అంటూ 10/20మంది రిపోర్టర్స్ కార్య క్రమ నిర్వాహకులను/అతిథులను మనీ కోసం వెంట పడటం నిత్యం జరిగే తంతు.వీరికి అసలు జరుగుతున్న ప్రోగ్రామ్స్ వివరాలు కూడా తెలియవు.నెల రోజులు ప్రేక్షకుడికి వచ్చిన వాళ్ళు కూడా ప్రెస్ అంటూ నిర్వాహకులను ఇబ్బంది పెడుతున్నారు.గతం లో రిపోర్టర్స్ గా పనిచేసిన వారు/రిటైర్డ్ ఉద్యోగులు/ప్రైవేట్ ఉద్యోగులు.ప్రైవేట్ ఫోటో గ్రాఫర్ లు ప్రెస్స్ అని వస్తున్నారు.. ప్రెస్ పేరుతో జరిగే ఈ దోపిడీ లో నిజం గా వార్తలు రాసుకునే విలేకర్ల పరిస్థితి ఘోరంగా వుంటుంది.ఫేక్ రిపోర్టర్స్ ను కట్టడి చేయడంలో రవీంద్రభారతి అధికారులు/పోలీసులు విఫల మవుతున్నారు. పోలీసులు అప్పుడవుడు ఫేక్ రిపోర్టర్స్ పై చర్యలు తీసుకుంటున్నా శా శ్వత చర్యలు లేవు!

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి : బండి రమేష్





కూకట్ పల్లి మేజర్ న్యూస్ :ప్రజా సమస్యల పరిష్కరించేందుకు తాను ఎప్పుడు ముందుంటానని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అన్నారు. బుధవారం మియాపూర్ లోని తన పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ కూకట్ పల్లి ఇన్చార్జిగా నియమితులైన సందర్భంగా నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూకట్ పల్లి నియోజకవర్గం ఇంచార్జి బాధ్యతలు అప్పగించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అధికారంలోకి వచ్చేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన వంతు ఎంతో కృషి చేశారని ఈ సందర్భంగా కొనియాడారు. సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తాము పనిచేసేందుకు ఎంతో గౌరవంగా ఉందని కొనియాడారు. అనంతరం సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ర్ష్మే పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ర్ష్మే కేకును కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, కొప్పిశెట్టి దినేష్ కుమార్, అశోక్, రాజశేఖర్ రెడ్డి, వినయ్ ముదిరాజ్, ర్ష్మే, పఠాన్, ఇమ్రాన్, అక్బర్, నయీమ్, నరసింహ, భారతమ్మ, జ్యోతి, సీనియర్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## బండి రమేష్ కలిసిన గదం రాజు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ బండి రమేష్ ను కెపిహెచ్బి డివిజన్ నాయకులు గంధం రాజు ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బండి రమేష్ కు శాలువాతో సత్కరించి పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కెపిహెచ్బి డివిజన్ ఉపాధ్యక్షుడు. డి.రంగస్వామి, పొడుగు అప్పారావు, మగుద్ద, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సూర్య



## ఘనంగా ప్రతీక్ రెడ్డి వర్ధంతి





నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : ప్రతీక్ రెడ్డి 12వ వర్ధంతి సందర్భంగా నల్గొండ పట్టణంలోని ప్రతీక్ రెడ్డి ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో పారిశుద్ధ్య సిబ్బందికి బట్టలు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి అల్లుడు ప్రణవ్ రెడ్డి, నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, పలువురు కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సెయింట్ మేరీస్ పాఠశాలలో స్వచ్ఛభారత్



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని సెయింట్ మేరీస్ హైస్కూల్ నందు (సిఆర్ఐడిఏ)భారత ప్రభుత్వ హైదరాబాద్ కేంద్రీయ మెట్ట వ్యవసాయ పరిశోధన సంస్థ నుండి ఏనుగు అమరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్ఐబిఎస్ఎం జాయింట్ డైరెక్టర్, సిఆర్ఐడిఏ శాస్త్రవేత్తలు డాక్టర్ బాసుదెబ్ సర్కార్, డాక్టర్ కే.ఏ.గోపీనాథ్, చిట్యాల మున్సిపల్ కమిషనర్ రామ్‌దుర్గారెడ్డి, విచ్చేసి విద్యార్థులకు స్వచ్ఛభారత్ కార్యక్రమం గురించి పరిసరాల పరిశుభ్రత గురించి వివరిస్తూ ప్రతి ఇంట్లో ప్లాస్టిక్ కవర్లని వాడకుండా బట్టసంచిని వాడే విధంగా తల్లిదండ్రులకు తెలియజేయాలని వివరించడం జరిగింది. విద్యార్థిని విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు శాస్త్రవేత్తలు ఎంతో ఓపికగా వివరణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపల్ గట్టు అలెగ్జాండర్ రెడ్డి, అరబిందో స్కూల్ ప్రిన్సిపల్ ఎండీ జమీరుద్దీన్, పాఠశాల డైరెక్టర్లు బోళ్ల జానకిరామ్ రెడ్డి, సిలువేరు యాదగిరి, ఏనుగు యాదగిరి రెడ్డి, ఏరుకొండ పద్మ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు నర్రా భిక్షం రెడ్డి, ఆలీమొద్దీన్, హరికృష్ణ, లావణ్య, శోభారాణి, సునీత, అర్చన, పావని, స్వాతి, లక్ష్మి, శ్రీవేణి తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీకి 9వ వార్డు కౌన్సిలర్ రాజీనామా



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని తొమ్మిదవ వార్డుకు చెందిన కౌన్సిలర్ బెల్లి సత్తయ్య బీఆర్ఎస్ పార్టీకి వ్యక్తిగత కారణాలవల్ల రాజీనామా చేస్తున్నట్లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తాను వార్డు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. నా మిత్రులు, శ్రేయోభిలాషులు, వార్డు ప్రజలతో చర్చించిన తర్వాత నా భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తానని తెలిపారు.

# పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన డి.ఎస్.పి





### విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన

నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను డి.ఎస్.పి నాగభూషణం బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్టేషన్ లోని రికార్డులను పరిశీలించి కేసుల నమోదు ప్రక్రియ వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ సిబ్బందికి చట్టపరమైన విధి విధానాలపై సలహాలు సూచనలను ఇవ్వడంతోపాటు ప్రజలతో మమేకమై నేరాల సంఖ్యను తగ్గించడానికి, ప్రజలను ప్రశాంత వాతావరణలో ఉంచేందుకు ప్రతి ఒక్క రక్షకుడు కృషి చేయాలని అన్నారు. అనంతరం మండల కేంద్రంలోని విజయమేరీ పాఠశాలలోని విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఫోన్ పే,గూగుల్ పే,బ్యాంక్ అకౌంట్ తదితర ఎకౌంట్ల పిన్ నెంబర్, ఓటిపి నెంబర్లను ఎట్టి పరిస్థితుల్లో ఇతరులకు తెలియజేయరాదని ఎవరైనా సైబర్ నేరగాళ్లు మీ ఎకౌంట్లను హ్యాక్ చేసినట్లయితే 1930 నెంబర్‌కు వెంటనే ఫోన్ చేసి వివరాలను తెలియపరిచినట్లయితే మీ ఎకౌంటుకు రక్షణ కల్పించే ఏర్పాటు చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకట్ రెడ్డి,హెడ్ కానిస్టేబుల్ మల్లయ్య, అమృత్,విజయ్ కృష్ణ, శ్రీనివాస్, హరి, నారాయణ, తిరుపతయ్య, నరేష్, బాలకృష్ణ, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సు సర్వీస్‌ను పునరుద్ధరించాలని కోరుతూ నార్కట్‌పల్లి డిపో మేనేజర్‌కు వినతి



రామన్నపేట, మేజర్‌న్యూస్ : నార్కట్‌పల్లి డిపో పరిధి నుండి రామన్నపేట నుండి వేములకొండ వరకు వెళ్ళే ఆర్టీసీ బస్సును పునరుద్ధ రించి ప్రయాణికులకు సౌకర్యం కల్పించాలని కోరుతూ నార్కట్‌పల్లి డిపో మేనేజర్ వెంకటమ్మ, సూపరిండెంట్ నర్సింహులు, వైస్ ఎంపిపి నాగటి ఉపేందర్, నీర్నేముల గ్రామ సర్పంచ్ ముత్యాల సుజాత రవి, లక్ష్మాపురం సర్పంచ్ ఉప్పు ప్రకాష్‌లు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేములకొండ బస్సు వల్ల ఉదయం వేళలో వేములకొండ లక్ష్మాపురం, శోభనాద్రిపురం, నీర్నేముల గ్రామాల విధ్యార్థిని, విద్యార్థులు ప్రయాణికులకు ఎందగానో ఉపయోగ కరంగా ఉండేదని గత కొన్ని సంవత్సరాలుగా బస్సు రాకపోవటంతో కళాశాలలకు వెళ్ళే విద్యార్థులకు అనేక ఇబ్బందులు ఏర్పడి రోజుకు 50 రుపాయల నుండి 100 రూపాయలు వెచ్చించి ఆటోలలో ఇతర ప్రయివేటు వాహనాలలో కళాశాలలకు వెళ్ళవలసి వస్తుందని,వారు అన్నారు. ఈ కార్యక్రమంలో శోభనాద్రిపురం వార్డు సభ్యులు ఎండి రషీద్, సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి 12వ వర్ధంతి





చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మండలంలో ఎలికట్టే, ఉరుమడ్ల గ్రామాలలో కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి 12వ వర్ధంతి సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ ఆధ్వర్యంలో ప్రతీక్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుత్తా యాదగిరి రెడ్డి, కోనేటి యాదగిరి, చెరుకు సైదులు, నాగార్జున యాదగిరి చారి కొండ కింది వెంకటరెడ్డి కొండ శ్రీనివాస్ కొండ రాములు కొండ కింది యాదగిరి రెడ్డి వార్డ్ మెంబర్ ఉయ్యాల పెంటయ్య కొండ ఎల్లయ్య కొండా వెంకన్న పెర్క శంకరయ్య మూడుదట్ల సురేష్, పట్ల జనార్ధన్, బొడ్డు శ్రీను, పందుల గోపాల్, చెరుకు యాదమ్మ, మెడి మనెమ్మ,కురుపటి లింగయ్య, చెరుకు శంకర్, కురుపటీ రామచంద్రం, కోనేటి క్రిష్ణ కాంగ్రెస్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి పడిపూజ



మోత్కూర్, మేజర్‌న్యూస్: మండలంలోని ముశిపట్ల గ్రామంలో శ్రీ బుగ్గరామలింగేశ్వర స్వామి గుట్టపైన అయ్యప్ప పడిపూజ తో పాటు మహా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ప్రధాన పూజారి ప్రదీప్ శర్మ పడిపూజ కార్యక్రమం నిర్వహించగా సుమారు 200 మంది పైగా అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముశిపట్ల గ్రామ సర్పంచ్ పైళ్ల విజయ, నర్సిరెడ్డి, రోహి ణి, రోహిత్ రెడ్డి, రామలింగం గురుస్వామి, మధు గురుస్వామి, విజయ్ గురుస్వామి, శేఖర్ గురుస్వామి, నర్సింహా గురు స్వామి, తండ సత్తయ్య, దశరథ, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.